Regd. No. H. 18

ఏడ్రుప్రతి 30 పైసలు

శుక్రవారం 22-6-73

**కౌసా +**

దెబ్బలకు దివ్యౌషధం సేవించండి. ఆయాసము వెంటనే నివారణయగును. శ్వాస పీల్చగా తెగిపోయి పోయిగానుండును. 'అసినోఫీలియా' కు చాలా మంచిది. వ్యాధిని శాశ్వతముగా నివారించి శరీరమునకు బలము కలిగించు అత్యుత్తమ ఔషధము. వె: 200ml. రూ. 4-25

ఏ. యస్. శర్మా,

రంగనాయకపేట - నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 45 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 24

**సిలోన్ యాత్ర**

రాను - పోను స్టీమరు,

సైట్ సీయింగ్ చార్జీలు

రు. 600 లు.

వివరములకు:

శ్రీ కృష్ణా

ఫ్యాన్సీ అండ్ బుక్ సెంటర్

(వినాయక సినిమా ఎదుట)

ట్రంకురోడ్డు - నెల్లూరు.

# నాయకత్వం-

## తన అభ్యర్థికోసం బ్రహ్మానందరెడ్డి- తనకోసం రఘురామయ్య





ఇద్దరూ ప్రధాని ప్రతినిధులే!

(మా హైదరాబాదు విలేఖరి)

అభ్యుదయ శక్తి దేశానికి ఇంకా నయం కాలేదు. అందరికి కొన్నాళ్ళు ఇంకా పథ్యం సాగిస్తుండే, మందు తీసుకో వల్సివుండేదని ఢిల్లీనుండి వచ్చిన పెద్ద, ఘన వైద్యుడు (ఉపమంత్రే కదా!) శ్రీ పంత్ ఆంధ్ర రాజకీయాల పరీక్షకు వచ్చి చెప్పిపోయాడు. ఫలితం వి మంచి [illegible] ప్రజాప్రభుత్వ పునరుద్ధరణ ఫలము దూరంగాపోయింది. రాష్ట్రపతిపాలన కొంతకాలం ఇంకా సాగిస్తేనేనికూడా బహిరంగంగా చెప్పిపోయాడు. ఆ ఢిల్లీ వైద్యుడు, పోతే [illegible] కాస్త మాట్లాడు కుంటూ వుండటం, ఆరోగ్యానికి మంచిది అని సలహాకూడా చెప్పాడు.

అయితే పంత్ సందర్శనం ప్రయోజనరహితం కాదు. అందరి స్వరూపాలు బయటపడ్డాయి. మనస్సులోగల అంతర్యాలు స్పష్టమైనాయి. కాని రాష్ట్ర కాంగ్రెసుసంస్థ అనేది లేకపోవడం వల్ల పంత్ కార్యక్రమాలన్నీ ఉద్యోగస్తులే నిర్వహించవల్సి వచ్చింది. కాంగ్రెసువాదులు ఆ పాతకపు [illegible] పెట్టుకోవడానికి ఉపయోగపడుతున్నా గాంధీ భవన్ నిర్మానుష్యంగానే వుంటూవస్తోంది. ప్రదేశ్ కాంగ్రెసు సంఘ ఉద్యోగస్తులు, మాజీ కార్యదర్శి శ్రీ చక్రపాణి మాత్రం యీ భవనాన్ని అంటిపెట్టుకొని వున్నారు. మాజీ కాంగ్రెసు తాత్కాలిక అధ్యక్షుడు ఇస్మాయిల్ సాయెబుగారు ఇల్లు ఖాళీచేసి, ఊరువిడిచి వెళ్ళారు. స్వతంత్ర భారత పౌరుడుగా మళ్ళీ రాజధాని చేరతారట! ఏమైనా పి. వి. ని నాశనం చేయాలనుకున్న కమ్యూనిస్టు ఇస్మాయిల్; ఇస్మాయిల్ను పురుగును తీసిపారేసినట్లు పారేయాలనుకున్న పి. వి. కూడా బాగుపడలేదు. వీరిద్దరూ కలిసి సమిష్టిగా కృషి చేస్తే రాష్ట్ర చరిత్ర ఎలాగవుండేది అనేది ఊహించుకోవల్సిందే. కాని వారిద్దరిమధ్య రేగిన స్పర్థలలోనే వ్యక్తిగతంగా [illegible] నికి [illegible] జరిగింది.

కాంగ్రెసుసంస్థ, ప్రజాప్రభుత్వము లేక పోతే కేంద్ర కాంగ్రెసు మంత్రుల కార్యక్రమాలు ప్రభుత్వోద్యోగులే నిర్వహించక తప్పదు కదా! అందుకనే పంత్ రాకను కూడా రాష్ట్ర రాజకీయ వాతావరణంపై శరీర రిపోర్టు కారణమంటారు. కాదు నా సూచనమేరకే ఆయనవచ్చారంటారు ఇస్మాయిల్. కానేకాదు దొక్కా రావే కారణం అంటారు కొందరు. డాక్టరు చెన్నారెడ్డితోసహా చాలామంది పంత్ రాక వల్ల కలిగిన ప్రయోజనంమాత్రం శూన్యం అనే అభిప్రాయానికి వచ్చేశారు.

నిజానికి పంత్ మంతనాలు కొన్ని విషయాలు విశదపర్చి తేటతెల్లం చేశాయి. కేంద్ర నాయకులకు ప్రజాప్రభుత్వ పునరుద్ధరణపట్ల ఆత్రుతకంటె పరిష్కార మార్గాన్వేషణపట్లనే దృష్టివున్నదని తెల్పి పోరు. రాష్ట్రపతి పాలనవల్ల కేంద్రానికి కలిగే నష్టంలేదు. ఒకవిధంగా తలకాయ నొప్పి తగ్గింది. ఈనాడు వివిధ రాష్ట్రాల వ్యవహారాలు చూస్తుంటే ముఖ్యమంత్రి ఎవరనేది తేలిన మర్నాటినుండే వ్యతిరేకులంతా ఏకమై ఒక సందిగ్ధ పరిస్థితిని కల్పిస్తున్నారు కదా! మన రాష్ట్రంలో మనం చూసేకదా యీ వైపరీత్యాన్నే

—కొరవ 12వ పేజీలో

GRAMS: CONWINE

OUR GOOD WISHES TO ALL OUR
ESTEEMED CUSTOMERS

**FIRST ANNIVERSARY ON 22-6-73**

# M/s Continental Wines

**WHOLE-SALE WINE MERCHANTS**

**Jonnalagaddavari St., NELLORE.**

**D. JANAKIRAMA REDDY,**
**Managing Partner.**

